## ‘ఓటమి భయంతోనే హత్యా రాజకీయాలు’

స్టేషన్ ఘన్‌పూర్, జఫర్‌గఢ్, నవంబర్ 1 : తెలంగాణలో కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని సర్వేలన్నీ చెబుతుండడంతోపాటు సీనియర్లకు కాకుండా ఎమ్మెల్యే టికెట్లను కోట్లకు అమ్ముకోవడంతో తమకు ఓటమి తప్పదన్న ఆలోచనతోనే కాంగ్రెస్ నాయకులు హత్యా రాజకీయాలు చేస్తున్నారని బీఆర్‌ఎస్ శ్రేణులు ఆరోపించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, చేపూరి వినోద్ మాట్లాడారు. మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యా ప్రయత్నంపై విచారణ చేపట్టాలన్నారు. పదేళ్లుగా ప్రశాంత వాతావరణంలో సీఎం కేసీఆర్ పరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ హ్యాట్రిక్ సాధిస్తారని, కాంగ్రెస్ అడ్రస్ లేకుండా పోతుందని జీర్ణించుకోలేకనే రేవంతర్‌రెడ్డి కొత్త ప్రభాకర్ రెడ్డిపై హత్యా ప్రయత్నం చేయించి రాష్ట్రంలో అలజడి సృష్టించారన్నారు. అనంతరం ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన హత్యాప్రయత్నంలో దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. కొత్త ప్రభాకర్‌రెడ్డిని కాపాడిన అంగరక్షుడికి వారు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా నాయకుడు బూర్లశంకర్, అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి, సర్పంచ్ కోతి రేణుకారాములు, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, గ్రామశాఖ అధ్యక్షుడు మునిగాల రాజు, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, గుర్రం రాజు, రజాక్‌యాదవ్, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి, బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గట్టు రమేశ్, జీడి రమేశ్, బూర్ల రాజు, అంబటి కిషన్ రాజు, కనకం గణేశ్, మేకల శ్రీకాంత్, జఫర్‌గఢ్ మండల అధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కరుణాకర్‌రావు, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, ఇల్లందుల శ్రీనివాస్, కడారి శంకర్, బొమ్మినేని పెద్దిరెడ్డి, అన్నెపు అశోక్, బీఆర్‌ఎస్ ముఖ్య శ్రేణులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ శ్రేణులు



చిల్పూరు : చిన్నపెండ్యాలలో మాట్లాడుతున్న నాయకులు, ప్రజాప్రతినిధులు



లింగాలఘనపురం : ఆర్‌ఐ కిశోర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# ఓటమి తప్పదనే కాంగ్రెస్ దాడులు

- దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి దాడిపై సమగ్ర విచారణ జరపాలి
- విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు
- తహసీల్దార్లకు వినతి పత్రాల అందజేత

లింగాలఘనపురం/చిల్పూరు/రఘునాథపల్లి, నవంబర్ 1 : ఓటమి భయంతో కాంగ్రెస్ పార్టీ దాడులకు దిగుతోందని బీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ, బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం తహసీల్ కార్యాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ వినతి పత్రాలు అందించిన అనంతరం లింగాలఘనపురం, రఘునాథపల్లిలో జడ్పీటీసీలు గుడి వంశీధర్‌రెడ్డి, బొల్లం అజయ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, వారాల రమేశ్‌యాదవ్, సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోకల శివకుమార్, చిల్పూరులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి, చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఈ పదేళ్లలో ఏ ఒక్క చిన్న ఘటన జరుగకుండా అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను సీఎంగా చేయాలని తలుస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని కాంగ్రెస్ ఇలాంటి దాడులకు పాల్పడుతుందన్నారు. దాడికి పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలుతీసుకోవాలని పోలీసు శాఖను కోరారు. లింగాలఘనపురంలో బీఆర్‌ఎస్ మండల ప్రధానకార్యదర్శి గవ్వల మల్లేశం, విండో చైర్మన్ బుషిగంపల ఉపేందర్, నాయకులు మార్పు శ్రీనివాస్‌రెడ్డి, చౌదరపెల్లి విజయభాస్కర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, కాటం కుమారస్వామి, బుషిగంపల ఆంజనేయులు, బస్వ మల్లేశ్, వేముల కృష్ణారెడ్డి, ఉప్పల మధు, కూకట్ల మల్లయ్య, చౌదరపెల్లి శేఖర్, కేమిడి యాదగిరి, మబ్బు కరుణాకర్, గోపాల్‌దాసు ఉపేందర్, స్వామి, నర్సయ్య, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు. చిల్పూరు సమావేశంలో మాజీ ఎంపీపీ జగన్మోహన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, రైతు బంధు సమితి మండల కోఆర్డినేటర్ జనగామ యాదగిరి, నియోజకవర్గ ఎస్సీసెల్ కోఆర్డినేటర్ ఇల్లందుల సుదర్శన్, జాతీయ చేనేత నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జెల దామోదర్, సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, మాజీ సర్పంచులు తాళ్లపల్లి సమ్మయ్య, మారబోయిన ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ తాళ్లపల్లి సంపత్, బీఆర్‌ఎస్ మండల నాయకులు పొన్నం శ్రీనివాస్, బొమ్మిశెట్టి బాలరాజు, రాజిరెడ్డి, మోడం బిక్షపతి, చిర్ర శంకర్, కర్నెకంటి వెంకటేశ్ పాల్గొన్నారు.



రఘునాథపల్లి : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

## మేరు కుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

జనగామ చౌరస్తా, నవంబర్ 1 : మేరు కుల సంఘం జనగామ జిల్లా నూతన కమిటీని శుక్రవారం పట్టణ కేంద్రంలో ఆ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ తాళ్ల సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా రాపర్తి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా సోమ వెంకన్న, కోశాధికారిగా దీకొండ విష్ణు, గౌరవ అధ్యక్షుడిగా కీర్తి నర్సయ్య, ముఖ్య సలహాదారులుగా కొత్తకొండ అజయ్‌కుమార్, రామగిరి శ్రీనివాస్, గూడూరు నరేందర్, రాపర్తి సుధాకర్, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులుగా కీర్తి యాదగిరి, పొడిశెట్టి లక్ష్మీనారాయణ, సంఘు ప్రతాప్, వెంకటనారాయణ, కృష్ణమూర్తి, ఆంజనేయులు, విజయ్‌కుమార్, సత్యం, అశోక్, సుధాకర్, కొండయ్య, వెంకటేశ్, రమేశ్, శ్రీనివాస్, సోమయ్య, రమేశ్, సత్యంను ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన జనగామ జిల్లా మేరు కుల సంఘం సభ్యులు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు లేకుండా చూడాలి

### డీఆర్డీవో మొగులప్ప

లింగాలఘనపురం, నవంబర్ 1 : ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో మొగులప్ప అన్నారు. మండలంలోని పటేల్‌గూడెం, నవాబుపేటలో ఐకేపీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు గన్నీబ్యాగులు ఇప్పటి వరకు సరఫరా కాలేదని తెలుపగా, ఆయన స్పందిస్తూ గురువారం వరకు తప్పకుండా బ్యాగులు అందుతాయన్నారు. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలన్నారు. మధ్యదళారులను ఆశ్రయించకుండా రైతులు తాము పండించిన పంటలను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయన వెంట డీపీఎం అనిల్ సీసీలు శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్ పాల్గొన్నారు.



పటేల్‌గూడెంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఆర్డీవో మొగులప్ప

## కడియం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరికలు

### పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన శ్రీహరి


స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 1 : నీతివంతమైన పాలనతో, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేసే నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి ముదిరాజ్ నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. బుధవారం డివిజన్ కేంద్రానికి చెందిన సీపీఎం, బీజేపీ పార్టీ నాయకులతో పాటు ముదిరాజ్ నాయకులు హనుమకొండలోని నివాసంలో కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కడియం శ్రీహరి బీఆర్‌ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సీపీఎంకు చెందిన సమ్మయ్య, గోనెల గట్టయ్య, బీజేపీకి చెందిన ఉపేందర్, వీరితోపాటు ముదిరాజ్ కమ్యూనిటీకి చెందిన మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు మునిగెల వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు, మాజీ ఎంపీటీసీ గోనెల ఉపేందర్, మాజీ వార్డు సభ్యులు, బూత్ కమిటీ కన్వీనర్లు, బూత్, యూత్ సభ్యులు పార్టీలో చేరారు.

#### లింగాలఘనపురం నుంచి..

లింగాలఘనపురం, నవంబర్ 1 : మండలంలోని గుమ్మడవెల్లి, లింగాలఘనపురానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి బుధవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. జనగామలోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి అధ్వర్యంలో గుమ్మడవెల్లి సర్పంచ్ కత్తుల శ్రీపాల్‌రెడ్డి ప్రోత్సాహంతో జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో దడిగె గట్టయ్య, భాషా, మణికంఠ, శ్రీనివాస్, రమేశ్, నరేశ్ వారి అనుయాయులు 46 మందితో, జంపేశ్ అధ్వర్యంలో 20మంది బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కడియం శ్రీహరి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ గోసంగి కిష్టయ్య, కారంపురి చంద్రయ్య పాల్గొన్నారు.




స్టేషన్‌ఘన్‌పూర్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న కడియం శ్రీహరి



లింగాలఘనపురం : పార్టీలో చేరిన వారితో కడియం

## ‘పల్లా’ను కలిసిన సేవాలాల్ సేన

జనగామ చౌరస్తా, నవంబర్ 1 : బీఆర్‌ఎస్ జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బుధవారం పట్టణ కేం ద్రంలోని ఆయన నివాసంలో సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని అన్ని తండాల్లో గిరిజన డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం అందజేశారు. దీనిపై ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా సానుకూలంగా స్పందించారు. సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు ధరావత్ శంకర్‌నాయక్, బానోతు మహేందర్, భూక్యా రాజు, అనిల్ చౌహాన్, రమేశ్, భిక్షపతి, విజయ్, అశోక్, ప్రశాంత్, సుమన్, వినోద్, విజయ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.



పల్లాకు వినతిపత్రం అందజేస్తున్న సేవాలాల్ సేన జిల్లా కమిటీ నాయకులు